Digital, tmedia.net.in

# టీ-మీడియా

నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక : 382
పేజీలు : 3
శుక్రవారం 10.07.2026

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

### రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా
## వద్దిరాజు నియామకం



**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ :** రాజ్యసభలో బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్రఫ్లోర్ లీడర్ గా నియమితులయ్యారు. రాజ్యసభ సభ్యుడుగా, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న కేఆర్ సురేష్ రెడ్డి పదవీకాలం ముగియడంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రను ఫ్లోర్ లీడర్‌గా నియామకం పట్ల తెలంగాణ మున్నూరు కాపు సంఘం నాయకులు పార్టీ అధినేత కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. వద్దిరాజు నియామకం బీసీల, తెలంగాణ హక్కుల సాధనలో కీలకంగా మారుతారని సంఘం అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ అన్నారు. వద్దిరాజు రవిచంద్ర సేవలను గుర్తించి కీలకమైన బాధలు అప్పగించిన కేసీఆర్‌కు మున్నూరు కాపు సమాజం కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన రాజ్యాంగపరమైన హక్కుల సాధనలో వద్దిరాజు కృషి మరింత పెరగడానికి అవకాశం దక్కిందని పేర్కొన్నారు

### కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

రాజ్యసభలో బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ గా , పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమితులైన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్టీ అధినేత కేసీఆర్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారుఈ సందర్భంగా రాజ్యసభ సెక్రటరీ జనరల్‌కు రాసిన లేఖను కేసీఆర్ ఎంపీ వద్దిరాజుకు అందజేశారు. తనకు రాజ్యసభ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా, పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నియమించినందుకు పార్టీ అధినేతకు వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ని కేసీఆర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# హైదరాబాద్ సేఫ్ ప్లేస్
## అందుకే పెట్టుబడులు

- సీఎం రేవంత్ రెడ్డి
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు




**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :** ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విషం చిమ్మడం ఆపి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవుపలికారు. కాలుష్యపు కోరల నుంచి నగరాన్ని రక్షించేందుకు పరిశ్రమల్ని ఓఆర్?ఆర్? వెలుపలకు తరలిస్తామని పునరుద్ఘాటించారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి శ్రీకారంచుట్టారు. పరిశ్రమల అవసరాలకు అనగుణంగా విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

### కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయి

భద్రత ఉండే చోటే ఎక్కువ పెట్టుబడులు వస్తాయన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ అందుకు అత్యంత అనుకూల ప్రదేశమని అభివర్ణించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని షాబాద్ మండలం సీతారాంపురంలో ప్రీమియర్ ఎనర్జీస్ యూనిట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని అభినందించారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందు ఉన్నప్పటికీ కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు వేధిస్తున్నాయని వాటి శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకెళుతోందని సీఎం వివరించారు.

### ప్రజల త్యాగాల వల్లే పరిశ్రమలు

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్స్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కోసమే స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ సంవత్సరం 1.10 లక్షల మంది యువత ఇంజనీరింగ్ పట్టాలతో బయటకి వస్తున్నారన్న ఆయన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరిశ్రమలు రావాలని కోరారు. బ్లూకాలర్ ఎంప్లాయిస్‌లో కొత్త స్కిల్స్ పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సీతారాంపురం ప్రజల త్యాగాల వల్లే ఇక్కడ పరిశ్రమలు ఏ ర్పా ట య్యా య ని వెల్లడించారు.

హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోంది గతంలోనూ రంగారెడ్డి జిల్లా ప్రజల త్యాగాల వల్లే ఓఆర్ఆర్, పరిశ్రమలు వచ్చాయని సీఎం కొనియాడారు. అత్యంత నివాస అనుకూల నగరాల జాబితాలో హైదరాబాద్ ముందుంటుందని, అయినప్పటికీ హైదరాబాద్‌ను కూడా కాలుష్య సమస్య వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని, అందుకే సిటీలో ఉన్న పరిశ్రమలను ఓఆర్ఆర్ వెలుపలకు తరలించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. పెరి అర్బన్ రీజియన్‌లో ప్రత్యేక మాన్యుఫ్యాక్చరింగ్ జోన్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

### ఏడాదిలోనే పరిశ్రమ

పెట్టుబడులతో పాటు ఆవిష్కరణలు, ఉత్పత్తిని తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీలో పాలసీనే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. 75 ఎకరాల్లో కేవలం ఏడాదిలోనే పరిశ్రమ నెలకొల్పడం పట్ల ప్రీమియర్ ఎనర్జీస్ యాజమాన్యాన్ని అభినందించిన సీఎం స్థానికులకు ప్రాధాన్యం ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు.

### నేడు చింతకానిలో
# రైతు ఆశీర్వాద సభ

- సీఎం రేవంత్ రెడ్డి హాజరు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




**టీ మీడియా ,జులై 9, చింతకాని:** జూలై 10న ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. గురువారం చింతకాని మండలం లచ్చగూడెం గ్రామంలో డిప్యూటీ సీఎం, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి రైతు భరోసా ఆశీర్వాద సభపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూలి వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా పెట్టుబడి సహాయాన్ని అందించిన నేపథ్యంలో జూలై 10న రైతు ఆశీర్వాద సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర మంత్రివర్గసభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 3 లక్షల మంది రైతులు ఈ సభకు హాజరవుతారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రతి రైతు ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. రైతులే రాష్ట్రానికి వెన్నెముక అని, రైతులకు ప్రతి అడుగులో అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద పదేళ్లలో మొత్తం రూ.72 వేల కోట్లు మాత్రమే అందించిందని, తమ ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రైతు భరోసా క్రింద రూ.35,830 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఒక లక్ష 67 వేల 877 కోట్లను వెచ్చించిందన్నారు. రైతు రుణమాఫీ, ధాన్యానికి బోనస్, పంటల బీమా, పంట నష్టపరిహారం, ఉచిత విద్యుత్, విద్యుత్ సబ్సిడీ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పలు రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ నిధులను వినియోగించినట్లు వివరించారు. కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్ల పెట్టుబడి సహాయాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. ఖమ్మం జిల్లా అంటేనే వ్యవసాయానికి ప్రతీక అని, నాగార్జునసాగర్ వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులతో ఈ ప్రాంతం వ్యవసాయాభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, భవిష్యత్తులో రైతులకు మరింత మేలు చేసే కార్యక్రమాలను అమలు చేస్తామని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు కూడా భాగస్వాములు కావాలని, కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ రాజకీయాల్లో మరోసారి రగడ..

- కడియం టార్గెట్‌గా కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు..!

**టీ మీడియా ,జులై 9, వరంగల్ :** మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నెలకొన్న విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. కడియం శ్రీహరి తనను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆరోపణలు చేశారు. తన శాఖకు సంబంధించిన అంశాలపై జరుగుతున్న వివాదంపై స్పందించిన మంత్రి, ప్రోటోకాల్ ఉల్లంఘనల అంశాన్నే తాను ప్రస్తావించానని స్పష్టం చేశారు. దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయానికి వెళ్లడాన్ని తాను ఎప్పుడూ తప్పుపట్టలేదని కొండా సురేఖ తెలిపారు. అయితే ఒక ఎమ్మెల్యే నేరుగా మంత్రి శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం సరైన పద్ధతి కాదని, ఇది ప్రభుత్వ ప్రోటోకాల్‌కు సంబంధించిన అంశమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వందలాది మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, ఎవరైనా తమ నియోజకవర్గ సమస్యలపై మంత్రులను కలిసి చర్చించవచ్చని, కానీ శాఖ

మిగతా 3లో..



### అణు ఇంధనం నుంచి రక్షణ వరకు
### భారత్-ఆస్ట్రేలియా ప్రధానుల
# ద్వైపాక్షిక చర్చలు

**టీ మీడియా జులై 9, ఢిల్లీ బ్యూరో :**

పౌర అణుశక్తి, సముద్ర భద్రత, కీలక ఖనిజాలు వంటి పలు కీలక రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసేందుకు భారత్-ఆస్ట్రేలియా పలు ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. వాణిజ్యం, రక్షణ సంబంధాలను పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన మూడు దేశాల పర్యటనలో భాగంగా ఇండోనేషియా నుంచి ఆస్ట్రేలియా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. అనంతరం భారత్-ఆస్ట్రేలియా సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా

మిగతా 3లో..




# ఉచిత సేవలు లేవు

టి మీడియా
(తెలుగు డిజిటల్)
తెలుగు డిజిటల్ మీడియా రంగంలో అగ్రగామి



తెలుగు డిజిటల్ మీడియా రంగంలో అగ్రగామిగా, ఐటీ ఎథిక్స్ కోడ్-2021కు లోబడి నడుస్తున్న టి మీడియా (తెలుగు డిజిటల్) లో ఎటువంటి ఉచిత సేవలు లేవు.

మీడియా సేవలతో పాటు మొత్తం 14 రకాల డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయి.

మాకు నెట్ బిల్లులు, ఆఫీస్ అద్దె, సిబ్బంది వేతనాలు, వాహనాల ఇంధనం, త్రాగునీరు, విద్యుత్ చార్జీలు వంటి ఖర్చులు ఉంటాయి.

అదేవిధంగా ఆస్పత్రి సేవలు, పిల్లల చదువులు కూడా మాకు ఉచితంగా లభించడం లేదు.

కాబట్టి ప్రతి ఒక్కరూ యాడ్ లేదా నగదు రూపంలో చెల్లించి సహకరించగలరు.

THANK YOU!

మా 14 రకాల డిజిటల్ సేవలు

1. వెబ్ డిజైన్ & డెవలప్మెంట్
2. మల్టీల్ యాప్ డెవలప్మెంట్
3. డిజిటల్ మార్కెటింగ్
4. SEO సేవలు
5. సోషల్ మీడియా మెనేజ్మెంట్
6. గ్రాఫిక్ డిజైన్
7. వీడియో ఎడిటింగ్
8. కంటెంట్ రైటింగ్
9. ఈ-కామర్స్ సోల్యూషన్స్
10. డొమెయిన్ & హోస్టింగ్
11. అన్‌లైన్ అడ్వరైజింగ్
12. బ్రాండింగ్ సేవలు
13. కన్సెల్టింగ్ సేవలు
14. ఇతర IT సేవలు

మీ ఆదరణ, సహకారం మా బలం

9966603340 www.tmedia.online tmedia2025@gmail.com

ధన్యవాదాలు – టి మీడియా (తెలుగు డిజిటల్)

# భీంరెడ్డి ఆస్తులన్నీ బినామీల పేర్లమీదే!

- ఆ చిట్టా అంతా భార్య ఫోన్‌లోనే

**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :**
ఫస్ట్ తన పేరిట ఆస్తులను కొనుగోలు చేయడం, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ రద్దు చేసి, బినామీలకు బదిలీ చేయడం. ఆ ఆస్తుల పత్రాలను తన దగ్గరే ఉంచుకొని ఫలాలను అనుభవించడం. ఇదీ పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ డీఎస్పీ సంకిరెడ్డి భీంరెడ్డి సాగించిన బినామీల దందా. ఏసీబీకి చిక్కిన పోలీసుల్లో అత్యంత అవినీతిపరుడిగా ముద్రపడిన భీంరెడ్డి కుట్రపూరిత ఎత్తుగడలపై ఈ నెల 7న కోర్టులో సమర్పించిన రిమాండ్ రిపోర్టులో ఏసీబీ కీలక అంశాల్ని పొందుపరిచింది.

**రిమాండ్ రిపోర్టులో ఏసీబీ సంచలన విషయాలు**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన డీఎస్పీ సంకిరెడ్డి భీంరెడ్డి కేసు రిమాండ్ రిపోర్టులో ఏసీబీ అధికారులు సంచలన విషయాలు పొందుపరిచారు. 1995 ఆగస్టు 22న ఎస్సైగా పోలీస్ శాఖలో చేరిన భీంరెడ్డి ఇప్పటి వరకు తన పేరు మీద రూ.10 కోట్ల ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ గుర్తించింది. అయితే ఆయన అధికారిక ఆదాయం మాత్రం రూ.2 కోట్ల 10 లక్షలు మాత్రమే ఉంది. కుటుంబ నిర్వహణకు రూ.1.03 కోట్ల వ్యయం అయినట్లు లెక్కల్లో తేలింది. ఈ లెక్కన ఆయన వద్ద ఉండాల్సిన ఆస్తులు కేవలం రూ. 1.06 కోట్లే అయినప్పటికీ, రూ.9 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ నిర్ధారించింది. ఈ సంపాదనను దాచిపెట్టేందుకు భీంరెడ్డి అనుసరించిన ఎత్తుగడలు రిమాండ్ రిపోర్టులో వివరించింది.

**భీంరెడ్డి బినామీల చిట్టా**



ప్రస్తుతం భీంరెడ్డి నివాసముంటున్న వెసెల్లా మెడోస్ విల్లాను 2024లో రూ.4.5 కోట్ల రిజిస్ట్రేషన్ విలువతో కొనుగోలు చేసినప్పటికీ ఇంకా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేదని ఏసీబీ గుర్తించింది. గచ్చిబౌలి జయభేరి పైన్ వ్యాలీలోని 3400 చదరపు అడుగుల క్రాంతి సియోన్ అపార్ట్?మెంట్ గ్రౌండ్ ఫ్లోర్‌ను బినామీ విష్ణువర్ధన్ రెడ్డి పేరుతో కొనుగోలు చేయించినట్లు తెలిపింది. 2023లో పటాన్‌చెరు డీఎస్పీగా పని చేస్తున్న సమయంలో ముత్తంగిలో రెండు ఇళ్లను కొనుగోలు చేసి బినామీ ఇంద్రకరణ్‌రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తేలింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న కారు సురేశ్? అనే బినామీ పేరుతో కొనుగోలు చేసినట్లు గుర్తించింది. 2007లో గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని 244 గజాల ప్లాటును తన తండ్రి పేరుతో కొనుగోలు చేయించి, 2010లో గిఫ్ట్ సెటిల్‌మెంట్ ద్వారా తిరిగి తన పేరుకు మార్చుకున్నాడు. 2012లో ఓ ఇంటిని రూ.45 లక్షలకు కొని అదే స్థలంలో జీ-ప్లస్ 12తో పాటు పెంట్ హౌస్ నిర్మించి తన ఆధీనంలోనే ఉంచుకున్నాడు. ఆస్తి పన్ను, విద్యుత్ బిల్లులు ఇప్పటికీ భీంరెడ్డి పేరుతోనే చెల్లిస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది.

**భార్య సెల్‌ఫోన్‌లో లభించిన ఆస్తులు**
ఈ కేసులో అత్యంత కీలక ఆధారంగా భీంరెడ్డి భార్య సెల్‌ఫోన్‌లో లభించిన ఆస్తుల చిట్టాను ఏసీబీ బయటపెట్టింది. గత నెల 18న సేవ్ చేసిన కొన్ని ఫొటోల్లో కుటుంబ సభ్యులకు ఏ ఆస్తి కేటాయించాలి, ఏ బినామీ పేరుతో ఏ ఆస్తి ఉంది, ఎవరికెంత ఇవ్వాలి, ఎవరికి ఎంత రావాలి అన్న వివరాలన్నీ చేతిరాతలో నమోదై ఉన్నట్లు వెల్లడించింది. బెంగళూరు దేవనహళ్లిలోని ఎకరం భూమి, మణికొండలోని 3 వేల చదరపు అడుగుల వాణిజ్య భవనం గురించి నరేందర్ రెడ్డికి తెలుసని రాసినట్లు తెలిపారు. ప్రగతి గార్డెన్స్‌లోని 500 గజాల ప్లాట్ పత్రాలు మాదాపూర్ వాసు కిట్టీ వద్ద ఉన్నట్లు రాసినట్లు తెలిపింది. జహీరాబాద్‌లో మూడున్నర ఎకరాల వ్యవసాయ భూమిని హోంగార్డు లక్ష్మణ్ పేరుతో రిజిస్టర్ చేసినట్లు, కర్ణాటకలోని వ్యవసాయ భూముల వివరాలు కూడా లక్ష్మణ్, మనోజ్, సరితలకు తెలుసని పేర్కొన్నట్లు వెల్లడించింది.

**ఇంకా ఎంత మంది బినామీలు ఉన్నారో?**
హైదరాబాద్ కామినేని ఆస్పత్రి సమీపంలోని 200 గజాల స్థలం గురించి శ్రీనాథ్‌రెడ్డికి తెలుసని, పటాన్‌చెరు జీపీఆర్? హౌసింగ్ సొసైటీలోని 400 గజాల భూమి ఇంద్రకరణ్ రెడ్డి పేరుతో ఉందని రాసినట్లు ఏసీబీ తెలిపింది. పటాన్‌చెరులో మరో 200 గజాల స్థలం లడ్డు నర్వ పేరుతో ఉందని, ప్రదీప్ గౌడ్ వద్ద నుంచి రూ.45 లక్షలు రావాల్సి ఉందని రాసినట్లు తెలిపారు. వికారాబాద్ మోమిన్‌పేటలో వెయ్యి గజాల భూమి, సరిత పేరిట రెండు ఎకరాల భూమికి చెల్లింపులు పూర్తి అయినా రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉందని చిట్టాలో నమోదైనట్లు ఏసీబీ పేర్కొంది. ఈ నెల 2న వెసెల్లా మెడోస్‌లో సోదాలు నిర్వహించిన సమయంలో భీంరెడ్డి ఛాతినొప్పి, శ్వాస సమస్యతో అస్వస్థతకు గురి కావడంతో అరెస్టును వాయిదా వేసినట్లు ఏసీబీ కోర్టుకు తెలిపింది. ప్రాథమిక చికిత్స అనంతరం బంజారాహిల్స్ సిటీ న్యూరో సెంటర్‌కు తరలించగా, ఈ నెల 6న డిశ్చార్జి అవుతున్న సమయంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. అయితే ఈ కేసులో ఇంకా ఎంతమంది బినామీలు ఉన్నారో?, ఎంత మేర అక్రమ ఆస్తులు బయటపడతాయన్నది ఆసక్తికరంగా మారింది.



## ఎస్ఐఆర్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా జులై 9, పెబ్బేరు :**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని చెలిమిల్ల ఐదు అరవ వార్డుల్లో జరుగుతున్న ఎస్ ఐ ఆర్ ఫామ్‌ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ స్థానిక కౌన్సిలర్ తాటికొండ కృష్ణతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఫామ్‌లు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే పనిని త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు సాంకేతిక సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ సాగర్ మాజీ డైరెక్టర్ రాముడు బిల్ రంగస్వామి అంగన్వాడి పుష్పవతి వార్డు కార్యకర్తలు హరికృష్ణ రమేష్ గౌడ్ తిరుపతయ్య ఆంజనేయులు రాముడు సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యనగరంలో వెలుగుచూసిన సరికొత్త మోసం..

- కేన్సర్ పేరుతో రూ.6 కోట్ల స్వాహా.. దంపతులపై కేసు!

**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :**
మానవత్వాన్ని ఆసరాగా చేసుకుని భారీ మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలు హైదరాబాద్‌లో కలకలం రేపుతున్నాయి. క్యాన్సర్ చికిత్స పేరుతో ఓ బిల్డర్ నుంచి రూ.6 కోట్లు తీసుకున్నారు. అంతేకాదు ఆ డబ్బులతో ఆస్తులు కొనుగోలు చేశారు. దీంతో అసలు విషయం బయటపడటంతో దంపతులపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం, వాసిరెడ్డి స్వాతి, ఆమె భర్త సుజీత్‌పై మల్లి రామకృష్ణారెడ్డి అనే బిల్డర్ ఫిర్యాదు చేశారు. స్వాతికి క్యాన్సర్ వ్యాధి ఉందని నమ్మించి, అత్యవసర చికిత్స కోసం డబ్బులు వసూలు చేశాడు. తన వద్ద నుంచి భారీ మొత్తంలో నగదు తీసుకున్నారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు అందజేస్తే తిరిగి చెల్లిస్తామని, లేకపోతే సమాన విలువైన బంగారం లేదా భూమి ఇస్తామని దంపతులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగిన సమయంలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. సూసైడ్ నోట్ రాసి కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు పెడతామని హెచ్చరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అంతేకాకుండా తీసుకున్న రూ.6 కోట్లతో భూములు, బంగారం, కారు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసి వాటిని కుటుంబ సభ్యుల పేర్లపై రిజిస్టర్ చేశారని ఆరోపించారు. సుజీత్ ఓ ప్రముఖ గోల్డ్ షాప్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఫిర్యాదు ఆధారంగా మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. డబ్బుల లావాదేవీలు, ఆస్తుల కొనుగోళ్లు, ఆరోపణల్లో వాస్తవాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.




# శ్రీచరణ్ పథకం ప్రకారం మా అమ్మాయిని చంపేశాడు

- రాధాగాయత్రి తల్లిదండ్రులు

**టీ మీడియా జులై 9, అమరావతి బ్యూరో :**
పక్కా పథకం ప్రకారమే తమ కుమార్తెను అల్లుడు శ్రీ చరణ్ చంపేశాడని టెకీ రాధా గాయత్రి తల్లిదండ్రులు ఆరోపించారు. తను అల్లుడు కాదని ఓ మృగమంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీచరణ్ తల్లిదండ్రులపైనా తమకు అనుమానం ఉందని తెలిపారు. టెకీ రాధా గాయత్రి మృతిపై ఆమె తల్లిదండ్రులు ఉత్తరాఖండ్‌లో న్యాయపోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో మసూరి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అనుమతితో ఘటనాస్థలికి వెళ్లారు. ఆ ప్రదేశాన్నంతటినీ పరిశీలించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హోమ్ స్టే ప్రాంతం రాత్రిళ్లు ఉండేందుకు అనుకూలంగా లేదని చెప్పారు. రాధా విశాఖ నుంచి మసూరికి వెళ్లిన సంగతి కూడా తమకు ఆలస్యంగా తెలియజేసినట్లు ఆమె తల్లిదండ్రులు చెప్పారు. తమ కుమార్తెను పక్కా పథకం ప్రకారమే అల్లుడు చంపేశాడని ఆరోపించారు. శ్రీచరణ్‌ను తక్షణమే అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని కోరారు. డెహ్రాడూన్ కలెక్టర్ ఆశిష్ చౌహాన్ ఈ కేసు దర్యాప్తుపై దృష్టిపెట్టారు. ఘటన జరిగిన సమయంలో జరిగిన పరిణామాలపై సమగ్ర దర్యాప్తు చేయనున్నారు. ఆ సమయంలో ఉన్న అధికారులు, సిబ్బందిని విచారించే యోచన చేస్తున్నారు. ఉత్తరాఖండ్, ఏపీ ప్రభుత్వాలు తమకు పూర్తి సహకారం అందిస్తాయని గాయత్రి తల్లిదండ్రులు తెలిపారు.గత కొన్ని రోజులుగా ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో ఉంటూ వారు న్యాయ పోరాటం చేస్తున్నారు. బుధవారం అక్కడ మీడియాతో మాట్లాడారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వంపై నమ్మకం ఉందని, న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తాజాగా రాధా గాయత్రి మృతిపై డెహ్రాడూన్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మెజిస్టీరియల్ విచారణ మంగళవారం ప్రారంభమైంది. అనుమానాస్పదంగా బెడ్‌పై రాధా గాయత్రి పడి ఉందని సుధాకర్‌కు శ్రీచరణ్ సమాచారమిచ్చి మసూరీకి వెంటనే బయలుదేరి రావాలంటూ విమాన టికెట్లు బుక్ చేశారు.



**పోస్టుమార్టం రిపోర్టు ఎక్కడ**
అయితే మసూరీలో ఘటన జరిగిన హోంస్టేకు బాధిత కుటుంబం చేరుకునే సరికే పోస్టుమార్టం పూర్తవడం, హోటల్ గదిలో రక్తపు మరకలున్న బెడ్ షీట్ తొలగించడంపై అప్పుడే రాధా గాయత్రి తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే పోస్టుమార్టం నివేదికపైనా మెజిస్టీరియల్ జోక్యం చేసుకోవాలని బాధిత కుటుంబం కోరింది. ఫోరెన్సిక్ నివేదిక జాప్యం కావడంతో పోస్టుమార్టం రిపోర్టు సైతం ఇంకా వెలుగులోకి రాలేదని సమాచారం.

# బండి భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :**
పోక్సో కేసులో బండి భగీరథ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఇవాళ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్?ను మంజూరు చేసింది. దర్యాప్తునకు సహకరించాలని, జామీనుతో పాటు రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. బండి భగీరథ్‌పై పేటబషీరాబాద్ పీఎస్‌లో పోక్సో కేసు నమోదు కాగా, మే 16న అతడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.



**షరతులకు కట్టుబడి ఉంటాడు**
బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు వాయిదా వేసింది. పిటిషనర్ తరపు న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ భగీరథ్ విద్యార్థి అని, 45 రోజులకు పైగా జైలులో ఉండటంతో జీవితంలో చాలా కోల్పోయాడని తెలిపారు. పరస్పర అంగీకారంతో జరిగిన దానిపై కేసులు నమోదు చేయడం చెల్లదని, ఇదే విషయాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులు పలు తీర్పుల్లో వెల్లడించాయన్నారు. బెయిల్ మంజూరు చేస్తే కోర్టు విధించిన షరతులకు కట్టుబడి ఉంటారన్నారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు వాదనలు వినిపిస్తూ మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే వాంగ్మూలాల సేకరణ మొదలైందన్నారు. దర్యాప్తు దాదాపు పూర్తికావచ్చిందని, గడువులోగా అభియోగ పత్రాన్ని దాఖలు చేస్తామన్నారు. ఈ దశలో బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేస్తారన్నారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.సుజన తీర్పును నేటికి వాయిదా వేశారు. తాజాగా భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

**అసలేం జరిగింది**
తన మైనర్ కుమార్తెను బండి భగీరథ్ లైంగికంగా వేధించాడంటూ ఆ బాలిక తల్లి మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్? చేయగా అతనిపై ఫోక్సో కేసు నమోదైంది. 17 ఏళ్ల బాలికను బండి భగీరథ్? లైంగికంగా వేధించడం, అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించడం, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ కుమార్తెకు ఇష్టం లేకున్నా ఫామ్‌హౌస్, ప్రైవేటు అపార్ట్?మెంట్లకు రావాలని భగీరథ్ బలవంతం చేసినట్లు ఫిర్యాదులో తెలిపారు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపిన అనంతరం మే 16న పోలీసులు బండి భగీరథ్?ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.


## మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, జులై 9, పెబ్బేరు :**
నూతనంగా ఏర్పాటైన గోపాల్ పేట మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సావ కార్యక్రమంలో నేడు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలోమార్కెట్ కమిటీ చైర్మన్ గా వెంకటేష్ వైస్ చైర్మన్ గా సత్యా శీల రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారికి శాలువా పూల మాలలతో సత్కరించి అభినందనలు తెలియచేసిన పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి కోసం ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్

**టీ మీడియా ,జులై 9, ఆత్మకూర్:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ముట్లంపల్లి గ్రామానికి చెందిన పూల్లరి రాములు 01.01.2020 లో చనిపోయినట్టు డెత్ సర్టిఫికెట్ తీశారు. అల్లరి రాములు కు 12 ఎకరాల వ్యవసాయ పొలం ఉన్నది. ఇతనికి ముగ్గురు భార్యలు. మొదటి భార్యకు ఇద్దరు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. పుల్లరి రాములు రెండవ భార్య కొడుకు పుల్లరి సాయిలు తన తండ్రి పుల్లరి రాములు 2020 సంవత్సరంలో చనిపోయినట్టు డెత్ సర్టిఫికెట్ చేశాడు. డెత్ సర్టిఫికెట్ పై ఉన్న సంతకం జైపాల్ రెడ్డి అనే అధికారి ది. సర్టిఫికెట్ జారీ అయిన సమయంలో తాను ఆత్మకూరులో పనిచేయడం లేనిదని అధికారి తెలిపాడు. 2025 సంవత్సరంలో ఫేక్ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసి, గతంలో పనిచేసిన తాసిల్దార్ చాంద్ పాషా సంతకాన్ని ఫోర్జరీ చేశారు. నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తాసిల్దార్ కార్యాలయానికి ఇచ్చే వీరా సత్తి కింద పుల్లరి సాయన్న పేరుపై 12 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఈ విషయం కొన్ని రోజుల తర్వాత పుల్లరి సాయన్న ఇద్దరు భార్యలకు తెలిసి , ఈ విషయంపై తాసిల్దార్ కార్యాలయం వివరణ కోరగా తాసిల్దార్ తనకేమీ పట్టనట్టు చూస్తున్నాడని బాధితులు తెలిపారు. ఈ వ్యవహారంలో గ్రామ పెద్దలు కొందరు మధ్యవర్తులుగా వ్యవహరించి తప్పులు సరిదిద్దె ప్రయత్నం చేస్తున్నారని, ప్రస్తుత తాసిల్దార్ డెత్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేశారని బాధితులు వాపోతున్నారుఆత్మకూర్ ఎమ్మార్వో కార్యాలయంలో నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే మూత్రం పల్లి గ్రామానికి చెందిన పుల్లరి రాములు కు ముగ్గురు భార్యలు. ఇతనికి 12 ఎకరాల వ్యవసాయం పొలం ఉన్నది.సంతకాన్ని ఫోర్జరీ చేసిన కేటుగాళ్ళనకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఆధారంగా 12 ఎకరాల భూమి బదిలీ అయినట్లు సమాచారం.ఘటన ఆలస్యంగా బయటపడడంతో పలు అనుమానాలు వ్యక్తం.లిఈ వ్యవహారంపై పూర్తి వివరాలు వెల్లడించేందుకు దాటవేస్తున్న ప్రస్తుత తహసీల్దార్‌లిఅసలు నిందితులు ఎవరు? ఫోర్జరీ ఎలా జరిగింది? అనే దానిపై విచారణ అవసరం.లిరెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


GOVERNMENT OF TELANGANA
TAHSILDAR OFFICE :: ATMAKUR MANDAL

Date:

**FAMILY MEMBER CERTIFICATE**

This is to certify that, Late Sri. Pullari Ramulu S/o Sayanna R/o Motlampally village of Atmakur Mandal was expired on 01-01-2020. The following family members are leaving behind him.

| Sl. No | Name of the Family Member | Relationship with the deceased person | Age | Married / Unmarried | Occupation | Residence with Mandal |
|---|---|---|---|---|---|---|
| 01 | Pullari Sayanna | Son | 19 years | Un-Married | Agril. Farmer | Motimpally Village of Atmakur Mandal |

This certificate is valid for obtaining monitory benefits from the Government and other financial transactions held in the name of deceased person.

Tahsildar
Atmakur Mandal


To,
Sri. Pullari Sayanna S/o Late Pullari Ramulu,
R/o Motlampally Village
Atmakur Mandal,
Wanaparthy District.

# ఆగస్టు 15లోపు ఈ ఏడాది ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తాం

- హైకోర్టుకు వివరించిన ప్రభుత్వం

**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :**
ఆగస్టు 15వ తేదీలోపు ఈ ఏడాదికి సంబంధించి ఫీజు రీయింబర్స్?మెంట్ చెల్లిస్తామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. 2, 3, 4వ సంవత్సరం విద్యార్థులకూ ఫీజు చెల్లిస్తామని పేర్కొంది. ఫీజు రీయింబర్స్?మెంట్?పై హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్?మెంట్ చెల్లించడం లేదంటూ పలు ఇంజినీరింగ్ కళాశాలలు హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే.

**ప్రభుత్వ ప్రతిపాదన వ్యతిరేకించిన కళాశాలలు**
ఫీజు రీయింబర్స్?మెంట్?పై హైకోర్టులో విచారణ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనను పిటిషనర్ల తరపు న్యాయవాదులు వ్యతిరేకించారు. కొన్నేళ్లుగా ఫీజు రీయింబర్స్?మెంట్ చెల్లించడం లేదని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఆ బకాయిలు దాదాపు రూ.10 వేల కోట్లు ఉంటుందన్నారు. 2023 నుంచి ఉన్న పెండింగ్? బకాయిలు వెంటనే చెల్లించాలని కళాశాలల యాజమాన్యాలు డిమాండ్ చేశాయి. తర్వాత కొంత గడువుతో మిగతా బకాయిలు చెల్లించేలా చూడాలని హైకోర్టును కోరారు. గత విచారణలో జీవో9లో నాలుగు నిబంధనలపై షరతు విధించింది. అందులో కొన్ని నిబంధలపై విధించిన స్టే ఎత్తివేయాలని ప్రభుత్వం హైకోర్టుకు విజ్ఞప్తి చేసింది. స్టే వల్ల కొత్తగా చేరిన విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది.





**అసలేం జరిగిందంటే?**
ఇంజినీరింగ్ ప్రవేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇటీవల ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సవరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీర్ఘకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడంతోపాటు, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఫీజులను విద్యార్థుల అకౌంట్లలో వేస్తామంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ పలు కళాశాలలు పిటిషన్‌లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు విద్యార్థుల నుంచి కళాశాలలు ఫీజులు వసూలు చేసుకోవచ్చంటూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను తొలగించాలని కోరుతూ ప్రభుత్వం పిటిషన్?ను దాఖలు చేసింది. వీటిపై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి బుధవారం మరోసారి విచారణ చేపట్టారు.పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయవద్దంటూనే గడువు కోరుతున్నారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఫీజులు విద్యార్థుల అకౌంట్లలో జమయ్యాక వారు చెల్లించకపోతే బకాయిల బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందో లేదో చెప్పాలని వారు ప్రశ్నించారు. రూ.2,800 కోట్ల బకాయి ఉండగా రూ.250 కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని పేర్కొన్నారు. గత బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారన్నదానిపై స్పష్టత ఇవ్వడంలేదని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ అడ్మిషన్లు ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్నాయన్నారు. ఫీజు చెల్లించనట్లయితే అడ్మిషన్‌లను కాలేజీలు నిరాకరిస్తున్నాయని హైకోర్టుకు వివరించారు. మధ్యంతర ఉత్తర్వుల కారణంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక నష్టపోయే ప్రమాదం ఉందని వాదనలు వినిపించారు.

# సర్కార్ వ్యార్థి హెయిర్ స్టైల్

- స్కూల్ విద్యార్థులు ఇలాగే కటింగ్ చేయించుకోవాలి

**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో :**
ప్రతి ఒక్కరి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనది. చిన్న వయసు నుంచే బాలలకు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించింది. ఇందులో భాగంగానే పాఠశాల విద్యార్థులకు కేశాలంకరణ (హెయిర్? స్టైల్?) విషయంలో సర్కారు నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. విద్యార్థి రూపం వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా విద్యాశాఖ వెల్లడించింది.




**నిబంధనలు ఇలా**
విద్యాశాఖ నూతన నిబంధనల ప్రకారం మగ విద్యార్థులు జుత్తును సరళంగా, శుభ్రంగా కత్తిరించుకోవాల్సి ఉంటుంది. వెనుక భాగంలో చక్కగా, శుభ్రంగా హెయిర్?కట్ చేసుకోవాలి. చిన్న కేశాలకు అనుమతి ఉంటుంది. క్రమశిక్షణకు విరుద్ధంగా, వింతగా ఉండే హెయిర్?? స్టైల్?ను ఇకమీదట తరగతి గదులోకి అనుమతించరు. తల్లిదండ్రులు ఈ విషయమై సహకరించాలని పాఠశాలల నిర్వాహకులు కోరుతున్నారు.

**అనుమతించని హెయిర్ స్టైల్లు ఇవే**
చాలా పొడవుగా లేదా గిరజాలుగా ఉన్న జుట్టు,జుట్టులో డిజైన్లు లేదా గీతలు,
తల వెనుక భాగంలో పొడవుగా ఉండే మల్లెట్ స్టైల్,స్పైక్? లేదా నిలువుగా ఉండే హెయిర్ స్టైల్,జుట్టుకు రంగు వేయడం,క్స్?ట్రీమ్? ఫేమ్? లేదా అతిగా స్టైలింగ్ చేసిన హెయిర్ కట్.
విద్యాశాఖ సాధారణ సూచనలు :
జుట్టును ఎల్లప్పుడూ శుభ్రంగా, చక్కగా ఉంచండి,పాఠశాల నియమాలను పాటించి క్రమశిక్షణతో ఉండండి,చక్కగా, శుభ్రంగా ఉండే హెయిర్? స్టైల్?ను ఎంచుకోండి,
మీ రూపం మీ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

**విద్యార్థుల్లేని పాఠశాలలు సున్నా**
తెలంగాణ రాష్ట్రంలో ఒక్క విద్యార్థి లేని బడుల సంఖ్య ఈసారి సున్నా. ఇలాంటి బడులు 2022-23లో 1,672, 2023-24లో 2,097 ఉండగా 2024-25 సంవత్సరంలో 2,245కు పెరిగింది. కాగా ఈసారి ఒక్కటీ లేకపోవడం గమనించదగ్గవిషయం. ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు సంబంధించి 2025-26 అకాడమిక్ ఇయర్?లో ఏకీకృత జిల్లా పాఠశాల విద్యా సమాచారం(యూడైస్) గణాంకాలను కేంద్ర విద్యాశాఖ మంగళవారం విడుదల చేసింది.



**తగ్గిన సింగిల్ టీచర్ పాఠశాలల సంఖ్య**
ఈసారి యూడైస్ గణాంకాల్లో జీరో విద్యార్థులున్న పాఠశాలలను చూపరాదని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటిని తాత్కాలికంగా మూసివేశామనే ఆప్షన్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో విద్యార్థులు ఒక్కరూ లేని పాఠశాలల సంఖ్య సున్నాకు పడిపోయింది. విద్యార్థులు చేరినట్లయితే మళ్లీ వాటిని తెరుస్తారు. 2022-23లో 6,054 సింగిల్ టీచర్ పాఠశాలలు ఉండగా 2023-2024లో 5,895, 2024-25లో 5,001, 2025-26లో 4793కి తగ్గడం విశేషం. పాఠశాలల్లో మౌలిక వసతుల్లో జాతీయ సగటు కంటే రాష్ట్ర పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి.రాష్ట్రంలో ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్? వరకు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో బోధించే ఉపాధ్యాయులు/అధ్యాపకులు 3,70,756 మంది ఉండగా వారిలో అధికశాతం 2,42,377 (65%) మంది మహిళలున్నారు.42,755 విద్యాసంస్థల్లో 76.76 లక్షల మంది విద్యార్థులున్నారు. అంటే ఒక్కో దాంట్లో విద్యార్థుల సగటు 184. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి 13వ స్థానం.మొత్తం విద్యార్థుల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటున్నది కేవలం 26.52 లక్షల మందే. ఎయిడెడ్ పాఠశాలల్లో 69,651 మంది ఉండగా పలు ప్రైవేటు విద్యాసంస్థల్లో 49.52 లక్షల మంది చదువుతున్నారు. అంటే అధికశాతం మంది ప్రైవేటు, కార్పొరేట్ స్కూల్స్?లో చదువుకుంటున్నారు.

# కువైట్‌లో దారుణం

- ఎడారిలో తెలంగాణ యువకుడి పూడ్చివేత
- సాయం చేసేందుకు వెళితే!

**టీ మీడియా ,జులై 9, నిజామాబాద్? :**
తెలంగాణకు చెందిన ఓ యువకుడు ఉద్యోగం కోసమని కువైట్?కు వెళ్లాడు. అక్కడ మెకానికల్? ఇంజినీర్?గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో తెలిసిన వాళ్లకు సాయం చేద్దామని ఆ యువకుడు వారు పిలిచిన చోటకు వెళ్లాడు. కానీ అక్కడ ప్రమాదవశాత్తు దుర్మరణం పాలయ్యాడు. అయితే ఈ విషయం బయటికి వస్తే జైలుకు వెళ్తామోనన్న భయంతో సాయానికి పిలిచిన వారు దారుణానికి ఒడిగట్టారు. అతడి మృతదేహాన్ని ఎడారిలోనే పూడ్చిపెట్టారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.



**అల్‌సల్మిలో మెకానికల్? ఇంజినీర్?గా వర్క్?**
డిచ్?పల్లి ఎస్సై ఆరిఫ్? తెలిపిన వివరాల ప్రకారం, నిజామాబాద్? జిల్లా డిచ్?పల్లి మండలం కొరట్?పల్లి తండాకు చెందిన కైలాశ్? (29) అనే యువకుడు ఉద్యోగం కోసమని కువైట్?కు వెళ్లాడు. అక్కడ అల్?సల్మిలో మెకానికల్? ఇంజినీర్?గా విధులు నిర్వర్తిస్తున్నాడు. డిచ్?పల్లి మండలానికే చెందిన మరో తండాకు చెందిన తండ్రీకుమారులు సైతం అక్కడే ఉంటున్నారు. ఈ క్రమంలో కైలాశ్?తో వారికి పరిచయం ఏర్పడింది.

**ప్రొక్లెయిన్ బాగు చేసేందుకు ఎడారిలోకి**
ఈ సంవత్సరం మార్చి 19న ఆ తండ్రీకుమారులు ఉన్నచోట ఓ ప్రొక్లెయిన్? చెడిపోయింది. దానిని బాగు చేయించటానికి కైలాశ్?ను ఆ ప్రొక్లెయిన్? ఉన్న ప్రదేశానికి తీసుకుని వెళ్లారు. అయితే ప్రొక్లెయిన్?కు మరమత్తులు చేస్తుండగా ఆకస్మికంగా ఓ ప్రమాదం జరిగింది. దాంట్లో కైలాశ్? తీవ్రంగా గాయపడి అక్కడే ప్రాణాలు విడిచాడు. అయితే తమ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావించిన ఆ తండ్రీకుమారులిద్దరూ భయపడ్డారు. విషయం బయటకు పొక్కకుండా కైలాశ్? మృతదేహాన్ని సాల్మి ఎడారిలోనే పూడ్చిపెట్టారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు.

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బంధువులు**
కైలాశ్ ఒక్కసారిగా? అదృశ్యమవటంతో అక్కడే ఉండే అతని బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే ఆ సమయంలో కువైట్?లో యుద్ధ వాతావరణం ఉండటంతో దర్యాప్తులో ఆలస్యం జరిగింది. ఇటీవల సీసీ ఫుటేజీల ఆధారంగా పోలీసులు విచారణ చేశారు. దాని ద్వారా నిందితుల్లో ఒకరిని పట్టుకోవటంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అయితే నిందితుల్లో ఒకరు ఎవరికీ అనుమానం రాకుండా ఇటీవల కువైట్? నుంచి నిజామాబాద్? జిల్లాలోని సొంతూరుకు వచ్చినట్లు సమాచారం.

**పరారీలో నిందితుడు** ఈ నేపథ్యంలో కువైట్?లో ఈ కేసుపై పోలీసులు విచారణ జరుపుతున్నారని కొందరు బంధువులు అక్కడి నుంచి బాధిత కుటుంబానికి సమాచారం ఇచ్చారు. బుధవారం కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు కుటుంబీకులకు తెలిశాయి. వెంటనే వారు న్యాయం కోసం డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. మృతదేహాన్ని పూడ్చిపెట్టిన వారిలో ఒకరు గణేశ్? అని తేలింది. అతను ఇక్కడకు వచ్చాడని, చర్యలు తీసుకోవాలని కైలాశ్? తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు

# వినతి పత్రం ఇస్తే వెంటనే పరిష్కారం

- ఆ కలెక్టర్‌కు పెరుగుతున్న క్రేజ్
- బారులు తీరుతున్న ప్రజలు!



**టీ మీడియా జులై 9, ఢిల్లీ బ్యూరో :**
సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే చాలా మంది ప్రజలు వెనుకంజ వేస్తుంటారు. ఒక చిన్న సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగాల్సి వస్తుందనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దరఖాస్తు ఇవ్వడం నుంచి సంబంధిత అధికారి వరకు చేరేందుకు కూడా సమయం పడుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. అందుకే ప్రభుత్వం ప్రజావాణి వంటి కార్యక్రమాన్ని ప్రారంభించింది. అయినా అక్కడ వరకు వెళ్లిన సమస్యలు ఎంత వరకు పరిష్కారం అవుతున్నాయి! అనే సందేహం ఇంకా ప్రజల్లో ఉంది. కానీ మధ్యప్రదేశ్‌లోని ఓ కలెక్టర్ కార్యాలయం మాత్రం ఇందుకు భిన్నంగా నిలుస్తోంది. అక్కడకు సమస్యతో వెళ్లిన వారికి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో బలపడింది. దీంతో ప్రతి మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ఇందౌర్? జిల్లా కలెక్టర్ శివం వర్మ అమలు చేస్తున్న విధానం ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా కలెక్టర్ ఎదుటే తమ సమస్యను చెప్పుకునే అవకాశం ఉండటంతో ప్రజలు దీనిపై ఆసక్తి చూపుతున్నారు. ప్రతి మంగళవారం ఉదయం నుంచే ఇందౌర్? కలెక్టర్ కార్యాలయం ప్రజలతో కిక్కిరిసిపోతుంది. ప్రధాన ద్వారం నుంచి రిజిస్ట్రేషన్ వరకు ఎక్కడ చూసినా సమస్యలతో వచ్చిన ప్రజలే కనిపిస్తారు. అవసరమైన నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత దరఖాస్తుదారులు కలెక్టర్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న విచారణ మందిరానికి చేరుకుంటారు. అక్కడి వాతావరణం సాధారణ ప్రభుత్వ కార్యాలయాల కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని వచ్చినవారు చెబుతున్నారు.


**వృద్ధులకు ప్రత్యేక ప్రాధాన్యం**
విచారణ సమయంలో కలెక్టర్ శివం వర్మ ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుగా వింటారు. సమస్య చెప్పేందుకు వచ్చిన వారిని తన ఎదుట నిలబెట్టకుండా పక్కనే కూర్చోబెట్టి మాట్లాడటం ఆయన ప్రత్యేకత. సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్న అనంతరం సంబంధిత శాఖ అధికారులతో అక్కడికక్కడే ఫోన్‌లో మాట్లాడటం లేదా ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేస్తుంటారు. దీంతో సమస్య పరిష్కార ప్రక్రియ వెంటనే ప్రారంభమవుతోంది. ఇక్కడ వృద్ధులకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఎక్కువసేపు నిలబడాల్సిన అవసరం లేకుండా వారికి ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేశారు. వృద్ధులు చెప్పే సమస్యలను కలెక్టర్ అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నారు. వారి ఫిర్యాదులకు సంబంధించిన శాఖల ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరై అవసరమైన వివరాలతో సిద్ధంగా ఉంటారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదుల పురోగతిపై కూడా అధికారులు తాజా సమాచారం అందజేస్తున్నారు.

**ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రజలతోనే!**
ప్రతి మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి భారీ సంఖ్యలో ప్రజలు రావడంతో అక్కడి సిబ్బందిపై కూడా పని భారం పెరుగుతోంది. భారీగా గుమిగూడిన ప్రజలను నియంత్రించేందుకు భద్రతా సిబ్బంది, కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు అవసరమైతే వాలంటీర్లు, స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను కూడా వినియోగిస్తున్నారు. అయినప్పటికీ, ప్రజలు మాత్రం తమ సమస్యను నేరుగా కలెక్టర్ శివం వర్మకే చెప్పాలని పట్టుబడుతుంటారు. ముఖ్యంగా వృద్ధులు తమ సమస్యలకు సంబంధించిన పత్రాలను ఇతర అధికారులకు ఇవ్వకుండా నేరుగా కలెక్టర్‌కే అందించాలని కోరుతుంటారు. కలెక్టర్ స్పందిస్తే తమ సమస్య తప్పకుండా పరిష్కారమవుతుందనే విశ్వాసంతో వారు ఇలా చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. దీనివల్ల శివం వర్మ ఉదయం నుంచి మధ్యాహ్నం, కొన్నిసార్లు సాయంత్రం వరకు కూడా ప్రజలతోనే గడుపుతుంటారు. ఫిర్యాదు స్వీకరించడమే కాకుండా దాని పరిష్కారాన్ని కూడా శివం వర్మ నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రతి కేసుకు సంబంధించి అధికారులకు గడువు నిర్దేశించి, తర్వాత నిర్వహించే 'టైమ్‌లైన్ సమావేశాల్లో వాటి పురోగతిని సమీక్షిస్తున్నారు. నిర్ణయించిన గడువులోగా సమస్యలను పరిష్కరించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆయన వెనుకాడడం లేదని అధికారులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులకు జరిమానాలు కూడా విధించినట్లు సమాచారం.

**ప్రతి అర్హుడికి పథకాలు అందాలని!**
ప్రస్తుతం ఇందౌర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న శివం వర్మ మధ్యప్రదేశ్ కేడర్‌కు చెందిన 2013 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆయన స్వస్థలం ఉత్తరప్రదేశ్. ఐఏఎస్‌గా ఎంపిక కాకముందు భోపాల్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్‌లో ఎంపికై వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇందౌర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, గ్వాలియర్ జిల్లా పంచాయతీ సీఈవోగా కూడా పనిచేశారు. ప్రస్తుతం ఆయన భార్య జయతి సింగ్ కూడా ఐఏఎస్ అధికారిణిగా మధ్యప్రదేశ్‌లోని బర్వానీ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. తన సేవా విధానం గురించి కలెక్టర్ శివం వర్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా వృద్ధులు, బలహీన వర్గాలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం ద్వారా కలిగే సంతృప్తి ఏ పదవికన్నా గొప్పదని ఆయన పేర్కొన్నారు.

## ఏపీలో కొవిడ్ కేసు నమోదు

- ఆందోళన అవసరం లేదన్న వైద్యులు



**టీ మీడియా జులై 9, అమరావతి బ్యూరో :**
కరోనా మహమ్మారికి ప్రపంచమంతా అతలాకుతలమైన విషయం తెలిసిందే. మార్చి 11, 2020 కరోనా వైరస్‌ను మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. జనజీవనం పూర్తిగా స్తంభించింది. ఈ వైరస్? చాప కింద నీరులా విస్తరించి మనుషుల ప్రాణాలు బలిగొంది. దీంతో బాధిత కుటుంబాల్లో పెను విషాదాన్ని మిగిల్చింది. ప్రభుత్వాలు కొవిడ్?పై మహాయుద్ధమే కొనసాగించింది. లాక్ డౌన్‌లు, భౌతిక దూరాలు, టీకాల రాకతో కోట్లాది ప్రాణాలు నిలిచాయి.అయినా కరోనా మళ్లీ కలవర పెడుతోంది. కొత్తవేరియంట్ రూపంలో ఎక్కడో చోట మళ్లీ కొవిడ్ కేసులు నమోదవుతుండడం ప్రజల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. తాజాగా ఏపీలో కరోనా కేసు నమోదు కావడం కలకలం రేపింది. బుధవారం నాడు వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి జ్వరం, తీవ్రమైన దగ్గుతో బాధపడుతూ కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో కొవిడ్ పాజిటివ్‌గా తేలింది.బాధితుడికి వైరస్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో రిమ్స్ వైద్యులు వెంటనే అప్రమత్తమయ్యారు. అతడిని సాధారణ రోగుల నుంచి వేరు చేసి, ఆసుపత్రిలోని ప్రత్యేక కొవిడ్ వార్డుకు తరలించారు. ప్రత్యేక జాగ్రత్తలతో చికిత్స అందిస్తున్నారు. రోగి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతానికి స్థిరంగానే ఉందని ఆసుపత్రి వర్గాలు పేర్కొన్నాయి. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వివరించాయి.

**ముందస్తు జాగ్రత్తలు**
మరోవైపు కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తే ఇంట్లో విడిగా ఉండాలని, వైద్యుల సలహాలు, సూచనలు అనుసరించి మందులు వాడాలని పేర్కొన్నారు. ప్రయాణాల్లోనూ, జనసమూహాల్లో ఉన్నప్పుడు తప్పని సరిగా మాస్కులు వాడాలన్నారు. కొవిడ్ కేసుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారు అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రోగ నిరోధకశక్తి తక్కువగా ఉన్న వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అదేవిధంగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని వైద్యులు సూచనలు చేశారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే మీకు మూడినట్లే..

- రవాణా శాఖ కీలక హెచ్చరిక



**టీ మీడియా ,జులై 9, హైదరాబాద్ బ్యూరో**
వాహనదారులకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. మైనర్లతో పాటు వాహన యజమానులపైనా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్ 199 ప్రకారం.. మైనర్ వాహనం నడిపినట్లు తేలితే ఆ వాహనం రిజిస్ట్రేషన్‌ను 12 నెలల పాటు రద్దు చేస్తామని అధికారులు తెలిపారు. అంతేకాకుండా, ఆ మైనర్‌కు 25 ఏళ్ల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబోమని వెల్లడించారు. గత ఏడాది మైనర్లకు వాహనాలు ఇచ్చిన కేసుల్లో 4,070 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు చేసినట్లు రవాణా శాఖ వెల్లడించింది.పిల్లల భద్రతతో పాటు ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశంతో మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని తల్లిదండ్రులకు అధికారులు విజ్ఞప్తి చేశారు. కొందరు ఇద్దరు, ముగ్గురు కలిసి బైక్‌లపై స్టంట్లు చేస్తూ తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం 18 ఏళ్లు పూర్తి చేసిన వారికే డ్రైవింగ్‌కు అర్హత ఉంటుంది. అయితే, పదో తరగతి చదివే వయస్సులోనే చాలామంది బైక్‌లు నడుపుతూ రోడ్లపై నిర్లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణనష్టం జరుగుతోంది.ఈ నేపథ్యంలో పోలీసులు ఇప్పటికే విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. తాజాగా తెలంగాణ రవాణా శాఖ కూడా నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరోసారి హెచ్చరించింది.

## శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవం...

**టీ మీడియా, జులై 9, పెద్దపల్లిజిల్లా ప్రతినిధి:**



సుల్తానాబాద్,పట్టణంలోని స్వప్న కాలనీలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సుప్రభాత శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయ 17వ వార్షికోత్సవం మహోత్సవాలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి సాయిబాబా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, విశేష అభిషేకం, పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామార్చన, ప్రత్యేక అర్చనలు, హోమాలు, మంగళహారతులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, మహామంగళహారతి తర్వాత భక్తులందరికీ మహా అన్నదానం నిర్వహించారు.
కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధన నాయక దామోదర్ రావు, కాంగ్రెస్ నాయకుడు అమ్మిశెట్టి తిరుపతి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబాను వేడుకున్నారు.వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు మాటేటి కృష్ణప్రియ--సంజీవ్, ఎడవెల్లి భారతి--రాంరెడ్డి, మాదూరి అరుణ--ప్రసాద్, చకిలం రమాదేవి--సత్యనారాయణ, జూలూరి సునీతారాణి--అశోక్, వెంగళదాస్ రజని--శ్రీధర్, యెల్లెంకి విజయ--వైకుంఠం,ముస్త్యాల లావణ్య--నాగేశ్వర్, కట్ల శారద--సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు బ్రహ్మశ్రీ ఉప్పరమల్యాల లక్షణశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, కార్యక్రమ నిర్వహణను బ్రహ్మశ్రీ గూడ రమేష్ శర్మ చేపట్టారు.

## వరంగల్ రాజకీయాల్లో మరోసారి రగడ..

కార్యాలయాల్లో నేరుగా సమీక్షలు నిర్వహించడం సరైన విధానం కాదని అన్నారు.కడియం శ్రీహరి ఈ విషయంపై తనకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల హోదాలు, మంత్రుల అధికార పరిధికి సంబంధించిన కనీస అవగాహన ఉండాలని సూచించారు. తనపై కడియం శ్రీహరి చేస్తున్న వ్యాఖ్యలు, ప్రవర్తన ఒక బీసీ మహిళగా తనను అవమానించే విధంగా ఉన్నాయని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగత స్థాయిలో గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.
తనపై జరుగుతున్న విమర్శల వెనుక రాజకీయ కుట్ర ఉందని మంత్రి సురేఖ ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన కొందరు నేతలు తనను లక్ష్యంగా చేసుకుంటున్నారని అన్నారు. కడియం శ్రీహరి కూడా టీడీపీ నుంచి వచ్చిన నాయకుడు కావడంతోనే తనపై ప్రత్యేకంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. అసలు కాంగ్రెస్ నాయకులతో తనకు ఎలాంటి సమస్యలు లేవని, పార్టీ మారి వచ్చిన కొందరు నేతలే తనపై ఫిర్యాదులు చేస్తూ రాజకీయంగా ఇబ్బందులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి తాను నిరంతరం పనిచేస్తున్నానని కొండా సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే తన లక్ష్యమని చెప్పారు. అయితే కొందరు కావాలనే వివాదాలు సృష్టించి తన ప్రతిష్టను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ వివాదంపై కడియం శ్రీహరి వర్గం నుంచి ఎలాంటి స్పందన వస్తుందనే అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇద్దరు కీలక నేతల మధ్య పెరుగుతున్న ఈ విభేదాలు రానున్న రోజుల్లో మరింత చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

## కృష్ణా డెల్టాకు మరోసారి గోదావరి భరోసా

- పట్టిసీమ ద్వారా నీటి తరలింపు



**టీ మీడియా జులై 9, కృష్ణా :**
కృష్ణా డెల్టాకు మరోసారి గోదావరి అండగా నిలుస్తోంది. ఎగువ ప్రాంతాల నుంచి కృష్ణా ప్రాజెక్టుల్లోకి నీరు రాకపోడవంతో గడ్డు పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కరువు కారణంగా ఆయకట్టు ఎండిపోకుండా కాపాడటంలో పట్టిసీమ మరోసారి ప్రాణదాత పాత్ర పోషిస్తోంది. పట్టిసీమ పంపుల ద్వారా గోదావరి నీటిని ప్రకాశం బ్యారేజీకి తరలిస్తున్నారు.

**442 టీఎంసీ ల నీటి వినియోగం**
ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు కురవట్లేదు! ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టుల్లోకి వరద నీరు రావట్లేదు! ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో కృష్ణా డెల్టాకు మరోసారి గోదావరి జలాలే దిక్కయ్యాయి. కృష్ణా డెల్టాకు బ్యాలెన్సింగ్ జలాశయంగా ఉన్న పులిచింతల ప్రాజెక్టులో ఉన్న 32 టీఎంసీలు ఏమాత్రం సరిపోని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు గోదావరి వరద జలాలు మళ్లించాలన్న ఉద్దేశంతో 2015లో చేపట్టిన పట్టిసీమ ఎత్తిపోతల పథకమే ఈ సారీ డెల్టాను ఆదుకుంటుంది. గత 11 ఏళ్లుగా 442 టీఎంసీ ల నీటిని పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు వినియోగించారు. డెల్టా కింద తూర్పు, పశ్చిమ కాల్వలతో పాటు గుంటూరు ఛానల్ కింద సుమారు 10 లక్షల 60 వేల ఎకరాలకు గోదావరి జలాలు ఊపిరి పోయనున్నాయి.

**సముద్రంలో కలిసిన 100 టీఎంసీ నీళ్లు**
ఈ ఏడాది ఇప్పటివరకు ఆలమట్టి జలశయానికి 12.88 టీఎంసీ లు, నారాయణపూర్‌కు 3.30 టీఎంసీలు, జూరాలకు 4.13 టీఎంసీ లు, తుంగభద్రకు 2.4 టీఎంసీలు, శ్రీశైలానికి 5.76 టీఎంసీ లు, నాగార్జున సాగర్‌కు 13.65 టీఎంసీ లు, పులిచింతలకు 2.44 టీఎంసీ లు, ప్రకాశం బ్యారేజీకి 5.35 టీఎంసీ లు మాత్రమే నీళ్లు వచ్చాయి. మరోవైపు గోదావరిలో ఈ ఏడాది అత్యంత తక్కువ నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభమైన 37 రోజుల తర్వాత తాజాగా 50 వేల క్యూసెక్కుల నీరు గోదావరికి వచ్చాయి. ధవళేశ్వరం బ్యారేజీ దాటి సముద్రంలోకి ఒక్క టీఎంసీ కూడా బుధవారం వరకు వెళ్లలేదు. గతేడాది ఇదే సమయానికి సుమారు 100 టీఎంసీలు సముద్రం పాలయ్యాయి.

**సంతోషం వ్యక్తం చేసిన రైతులు**
పట్టిసీమ నుంచి గోదావరి నీటిని ఎత్తిపోయాలంటే ఇక్కడ ం14 మీటర్ల నీటిమట్టం ఉండాలి. గోదావరి డెల్టాకు ఆయకట్టు పరిధిలో నీటి ప్రవాహాలు ఇప్పటి వరకు ప్రశ్నార్థకంగా మారాయి. నది ఎగువ ప్రాంతం నుంచి ప్రవాహాలు, అంచనాలను పరిగణనలోకి తీసుకుని ఎత్తిపోతల పంపులను బుధవారం ప్రారంభించారు. పట్టిసీమ నీరు పోలవరం కుడి ప్రధాన కాలువ ద్వారా ప్రకాశం బ్యారేజీకి చేరడానికి సుమారు 175 కిలోమీటర్లు ప్రవహించాల్సి ఉంటుంది. దీనికి రెండు నుంచి మూడు రోజుల సమయం పడుతుంది. పట్టిసీమ ద్వారా గోదావరి నీరు వస్తుండటంతో కృష్ణా డెల్టా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శవయాత్రగా మారుతున్న సరదా యాత్రలు..

- మాసాలొద్ది జలపాతంలో పడి బీటెక్ విద్యార్థి మృతి..



**టీ మీడియా, జులై 9, ములుగు :**
వర్షాకాలం వచ్చిందంటేచాలు జలపాతాల సందర్శన కోసం పరుగులు తీసే జనం ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. అటవీశాఖ ఆంక్షలు బేఖాతరు చేస్తూ జల సమాది అవుతున్నారు. తాజాగా ఇంజనీరింగ్ విద్యార్థి జల పాతంలో పడి మృతి చెందిన ఘటన కలకలం రేపింది.. స్నేహితులతో కలిసి సరదాగా విహారయాత్రకు వచ్చిన ఆ బాలుడి ప్రాణాలు జలపాతాలు మింగేశాయి..ఘనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..

**తెలంగాణ -- ఛత్తీస్ గడ్ సరిహద్దు:**
ములుగు జిల్లాలోని జలపాతాలు ప్రమాదాలకు కేరాఫ్ గా మారాయి.. ఈ ప్రాంతంలో మొత్తం తొమ్మిది జలపాతాలు ఉన్నాయి. కానీ కేవలం బొగత జలపాతాలకు మాత్రమే అటవీశాఖ అనుమతి ఉంది.. అక్కడికి మాత్రమే సందర్శకులను అనుమతిస్తారు..అనుమతిలేని జలపాతాల సందర్శనకు వెళ్ళే జనం ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. తాజాగా వాజేడు మండలం దూలాపురం గ్రామ శివారులోని మాసాలొద్ది జలపాతం మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది. సిద్దిపేట జిల్లాకు చెందిన యాదవైభవ్ కుమార్ (18)బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థి, ఆరుగురు స్నేహితులతో కలిసి జలపాతాన్ని సందర్శించేందుకు వచ్చి ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు.ప్రత్యక్ష సాక్షులు, పోలీసుల సమాచారం ప్రకారం, జలపాతం వద్దదిగుతూ, ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న సమయంలో వైభవ్ కుమార్ కాలుజారి నీటిలో పడిపోయాడు.. అక్కడే ఉన్న కొందరు యువకులు వెంటనే ధైర్యంచేసి అతడిని నీటిలో నుంచి బయటకు తీశారు. వెంటనే సీపీఆర్ చేశారు..సమయం వృథా చేయకుండా బైక్ పై వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే, ఆసుపత్రికి చేరుకున్న సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అక్కడ విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ అత్యవసరంగా సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఏటూరునాగారం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే వైభవ్ కుమార్ మృతి చెందాడుసంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వాజేడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు. వర్షాకాలంలో జలపాతాల వద్ద ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో భద్రతాచర్యలు, హెచ్చరిక బోర్డులు, పర్యాటకుల నియంత్రణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.. అనుమతి లేని జలపాతాల వద్దకు వెళ్లవద్దని పోలీసులు, అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు.

# అణు ఇంధనం నుంచి రక్షణ వరకు

## భారత్-ఆస్ట్రేలియా ప్రధానుల

# ద్వైపాక్షిక చర్చలు

సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ, భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలను క్రికెట్‌తో పోలుస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారురెండు దేశాల మధ్య సంబంధాలకు క్రికెట్ ఒక దౌత్య భాషలా పనిచేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మెల్‌బోర్న్‌ను ప్రపంచ క్రీడా రాజధానిగా భావిస్తారని, ఇక్కడ క్రీడల గురించి మాట్లాడకపోవడం అంటే క్రికెట్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ప్రారంభించకపోవడమే అని అన్నారు. భారత్-ఆస్ట్రేలియా సమావేశాల తీరును క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లతో పోల్చిన ప్రధాని, మన కార్యాచరణ వన్డే మ్యాచ్‌లా స్పష్టమైన లక్ష్యంతో ఉంటుందని తెలిపారు. అలాగే నిర్ణయాలు టీ20 మ్యాచ్‌లా వేగంగా ఉంటాయని, భాగస్వామ్యం మాత్రం టెస్ట్ మ్యాచ్‌లా బలంగా, చిరస్థాయిగా కొనసాగుతుందని అన్నారు.

రక్షణ, సముద్ర భద్రతపై ప్రత్యేక దృష్టి

ఇరు దేశాలు సంయుక్త రక్షణ, భద్రతా సహకార ప్రకటనను ఆమోదించాయి. దీని ద్వారా రక్షణ పరిశ్రమల్లో భాగస్వామ్యం, ఉమ్మడి ఆవిష్కరణలు, సమాచార మార్పిడి, విపత్తుల సమయంలో మానవతా సహాయం, సహాయక చర్యల్లో సహకారం మరింత బలోపేతం కానుంది. అలాగే సముద్ర భద్రత సహకార రోడ్‌మ్యాప్‌పై అంగీకారం కుదిరింది. దీనివల్ల తీర ప్రాంత నిఘా, సమాచార మార్పిడి, సముద్ర కాలుష్య నియంత్రణ, శోధన-రక్షణ చర్యలు, సామర్థ్యాల పెంపుపై కలిసి పనిచేయనున్నారు. భారత తీర రక్షక దళం, ఆస్ట్రేలియా మారిటైమ్ బోర్డర్ కమాండ్ మధ్య అవగాహన ఒప్పందం కూడా కుదిరింది. ఇంధన భద్రతపై ఇరు దేశాలు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఆస్ట్రేలియా నుంచి భారత్‌కు యురేనియం సరఫరా జరిగేలా పౌర అణు ఒప్పందం కింద పరిపాలనా ఏర్పాటుపై అంగీకారం కుదిరింది. దీని ద్వారా భారత్ ఇంధన వనరులు మరింత విస్తరించడంతో పాటు శక్తి భద్రత బలోపేతం కానుంది.

### సైబర్, కీలక సాంకేతికతల్లో భాగస్వామ్యం

సైబర్ భద్రత, కీలక సాంకేతికతలు, సరఫరా గొలుసుల బలోపేతానికి 'ఆస్ట్రేలియా-ఇండియా పార్ట్‌నర్‌షిప్ ఫర్ సైబర్, క్రిటికల్ టెక్నాలజీస్ అండ్ సప్లై చైన్స్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే ఖనిజ అన్వేషణ, కీలక ఖనిజాల రంగంలో భూగర్భ సర్వే సంస్థల మధ్య సహకారానికి కూడా ఒప్పందాలు కుదిరాయి. భువనేశ్వర్‌లోని జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థలో మైనింగ్, మైనింగ్ పరికరాలపై సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరులో ఫ్లిండర్స్ యూనివర్సిటీ, గురుగ్రామ్‌లో విక్టోరియా యూనివర్సిటీ క్యాంపస్‌ల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. వృత్తి విద్య ప్రమాణాల మెరుగుదల, నైపుణ్యాభివృద్ధి కోసం భారత జాతీయ వృత్తి విద్యా మండలి (ఎన్‌సీవీఈటీ), ఆస్ట్రేలియన్ స్కిల్స్ క్వాలిటీ అథారిటీ (ఏఎస్‌క్యూఏ) మధ్య పత్రాల మార్పిడి జరిగింది.

స్వదేశానికి చేరిన మూడు ప్రాచీన పురావస్తువులు

ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా మూడు విలువైన భారతీయ పురావస్తువులను భారత్‌కు తిరిగి అప్పగించింది. వీటిలో 11-12వ శతాబ్దానికి చెందిన నంది విగ్రహం, భద్రకాళితో కూడిన కాంస్య త్రిశూలం, 12వ శతాబ్దానికి చెందిన షణ్ముఖుడు (స్కందుడు) శిలా విగ్రహం ఉన్నాయి. సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో ఇది మరో కీలక అడుగుగా భావిస్తున్నారు.

## దేశంలో భారీ వర్షాలు

- వరదలో కొట్టుకుపోయిన 3000 సిలిండర్లు



**టీ మీడియా జులై 9, ఢిల్లీ బ్యూరో :**
దేశంలోని పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు విధ్వంసం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, నివాసాలు, భవనాలు కూలడంతో జనజీవనం అస్తవ్యస్థమైంది. రైళ్లు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు అధికారులు పలు చోట్ల రెస్క్యూ బృందాలను రంగంలోకి దించారు. వరద ప్రభావిత ప్రాంతాల నుంచి వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో దేశంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

### ఢిల్లీలో వరుణుడి ఉగ్రరూపం

దేశ రాజధాని ఢిల్లీలో వరుణుడు ఉగ్రరూపం దాల్చాడు. గత రాత్రి నుంచి కురిసిన కుండపోత వర్షాలకు పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. భారీ వర్షాల దృష్ట్యా అధికారులు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లు జారీ చేశారు. ఢిల్లీ వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కుండపోత వర్షాల కారణంగా రోహిణి ప్రాంతంలో కొత్తగా నిర్మిస్తున్న నాలుగంతస్తుల భవనం కుప్పకూలి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా అక్షరధామ్ ఆలయం సమీపంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్‌లో భారీ వర్షాల కారణంగా రోడ్లు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఢిల్లీ-జయపుర హైవే సర్వీస్ లేన్, బసాయి, ఉమంగ్ భరద్వాజ్ చౌక్, కదీపూర్, సెక్టార్ 10ఏ, సోహ్నా రోడ్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

### మహారాష్ట్రలోనూ బీభత్సం - వరదలో సిలిండర్లు

అటు, మహారాష్ట్రలోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పింప్రి చించ్వాడ్‌లో కొండలా పేరుకుపోయిన చెత్తకుప్ప కూలి మూడంతస్తుల భవనం దెబ్బతిన్న ఘటనలో 9 మందిని విపత్తు నిర్వహణ బృందాలు రక్షించాయి. మరో 11 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. వారి కోసం సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. థాణే జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. 8 వందల మందిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అటు ముంబయిలో ఉరుములతో కూడిన జల్లులు పడటంతో లోకల్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వసాయి-విరార్ సెక్షన్‌లో నీరు నిలిచి గుజరాత్ వైపు వెళ్లే రైళ్ల రాకపోకలకు ఆటంకం కలిగింది. భోర్ ఘాట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ముంబయి-పుణె మార్గంలో రైల్వే సేవలకు అంతరాయం ఏర్పడింది. రానున్న రోజుల్లో మహారాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

### వరదలో కొట్టుకుపోయిన 3000 సిలిండర్లు

ఒకవైపు అమెరికా, ఇరాన్ యుద్ధంతో గ్యాస్ సిలిండర్లను అత్యంత భద్రంగా దాచుకోవాల్సిన పరిస్థితి ఉంటే మరోవైపు ప్రకృతి ప్రకోపానికి ఏకంగా వేల సంఖ్యలో గ్యాస్ సిలిండర్లు నీటిపాలయ్యాయి. మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు రాయగఢ్ జిల్లాలో ఈ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. భారీ వర్షాల కారణంగా ఏకంగా 3 వేలకు పైగా గ్యాస్ సిలిండర్లు వరదనీటిలో కొట్టుకుపోయాయి. రాయగఢ్ జిల్లాలోని పాతాళ్‌గంగ ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ జలమయమైంది. ఆ వరద ప్రవాహ తీవ్రతకు 3వేల వరకు సిలిండర్లు పాతాళగంగ నదిలోకి కొట్టుకుపోయాయి. వాటిలో కొన్ని ఖాళీవి కూడా ఉన్నాయి. ఒడ్డుకు కొట్టుకొచ్చిన సిలిండర్లను ఎవరూ తీసుకెళ్లవద్దని అధికారులు కోరారు. నదిలోకి కొట్టుకొచ్చిన సిలిండర్లలో గ్యాస్ ఉందో లేదో, సురక్షితమైన స్థితితో ఉన్నాయో లేదో చెప్పలేమని, ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

### గుజరాత్‌లో 9 మంది మృతి!

ఇక, గుజరాత్‌లోని సూరత్ నగరాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా 9 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహారం, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరంలోని పలు ప్రాంతాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. జమ్మూకాశ్మీర్‌లో భారీ వర్షాల కారణంగా దోడా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు పోటెత్తాయి. అధికారులు అత్యవసర సహాయక చర్యలు చేపట్టారు. అక్కడి పరిస్థితులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో చర్చించారు.